Anti Ragging Committee

Objective:

To root out ragging in all its forms from institution by prohibiting it by law, preventing its occurrence by following the provisions of these Regulations and punishing those who indulge in ragging as provided for in these Regulations and the appropriate law in force.

To prohibit any conduct by any student or students whether by words spoken or written or by an act which has the effect of teasing, treating or handling with rudeness a fresher or any other student, or indulging in rowdy or indiscipline activities by any student or students which causes or is likely to cause annoyance, hardship or psychological harm or to raise fear or apprehension thereof in any fresher or any other student or asking any student to do any act which such student will not in the ordinary course do and which has the effect of causing or generating a sense of shame, or torment or embarrassment so as to adversely affect the physique or psyche of such fresher or any other student, with or without an intent to derive a sadistic pleasure or showing off power, authority or superiority by a student over any fresher or any other student; and thereby, to eliminate ragging in all its forms from universities, deemed universities and other higher educational institutions in the country by prohibiting it under these Regulations, preventing its occurrence and punishing those who indulge in ragging as provided for in these Regulations and the appropriate law in force.

Punishable offences under Ragging

- Abetment to ragging;
- Criminal conspiracy to rag;
- Unlawful assembly and rioting while ragging;
- Public nuisance created during ragging;
- Violation of decency and morals through ragging;
- Injury to body, causing hurt or grievous hurt;
- Wrongful restraint;
- Wrongful confinement;
- Use of criminal force;
- Assault as well as sexual offences or even unnatural offences;

- Extortion;
- Criminal trespass;
- Offences against property;
- Criminal intimidation;
- Attempts to commit any or all of the above mentioned offences against the victim(s);
- Physical or psychological humiliation.
- All other offences following from the definition of "Ragging".

Anti-ragging Programmes conducted during academic years 2015-2020

S.No.	Name of the activity	Date of activity	Academic Year	Remarks
1	Anti-ragging awareness programme	25/11/2015	2015-16	
2	Anti-ragging awareness programme	09/07/2016	2016-17	
3	Anti-ragging awareness programme	21/07/2017	2017-18	
4	Anti-ragging awareness programme	06/08/2018	2018-19	
5	Anti-ragging awareness programme	24/07/2019	2018-19	

Anti-ragging Programme for the Academic year 2015-16

We have conducted Anti-ragging awareness Programme in our College. All the Students and Staff took part in the Anti-ragging awareness Programme. The Speakers are the the chief guest Junior Civil Judge,Smt Dr. Y. Nagaraja Naidu, the Principal of the College, Mr. M.Buchaiah, Convener, anti-ragging committee, members of the committee has involved and delivered speech on Anti-ragging awareness to the students. All the NCC and NSS Students took active part in Anti-ragging Programme.

DATE: 25-11-2015





Anti-ragging Programme for the Academic year 2016-17

We have organised Anti-ragging awareness Programme, anti- harassment programme in our College. All the Students and Staff took part in the Anti-ragging awareness Programme. The Speakers are Dr. Y. Nagaraja Naidu, the Principal of the College,. M.Buchaiah, Convenor, anti-ragging committee, members of the committee has involved and delivered speech on Anti-ragging awareness to the students. All the NCC and NSS Students took active part in Anti-ragging Programme.

DATE: 09-07-2016





Anti-ragging Programme for the Academic year 2017-18

We have organised Anti-ragging awareness Programme, anti- harassment programme in our College. All the Students and Staff took part in the Anti-ragging awareness Programme. The Speakers are Dr. Y. Nagaraja Naidu, the Principal of the College,. M.Buchaiah, Convenor, anti-ragging committee, members of the committee has involved and delivered speech on Anti-ragging awareness to the students. All the NCC and NSS Students took active part in Anti-ragging Programme.

Date: 21-7-2017


ORIENTATION PROGRAMME
FOR 1st YEAR STUDENTS
NSS - I & II
SC & KVSC Govt. DEGREE COLLEGE
NANDYAL


ORIENTATION PROGRAMME
NSS - I & II
NANDYAL



Anti-ragging Programme for the Academic year 2018-19

We have organised Anti-ragging awareness Programme, anti- harassment programme in our College. All the Students and Staff took part in the Anti-ragging awareness Programme. The Speakers are Sri. P.Sreedar, the Principal of the College,. M.Buchaiah, Convenor, anti-ragging committee, members of the committee has involved and delivered speech on Anti-ragging awareness to the students. All the NCC and NSS Students took active part in Anti-ragging Programme.

Date: 06-08-2018





Anti-ragging Programme for the Academic year 2019-20

We have orgnised Anti-ragging awareness Programme in our College. All the Students and Staff took part in the Anti-ragging awareness Programme. The Speakers are ,Circle inspector of police, III Town Police station,Nadyal,Shivashankar garu,the Principal, Dr.M.Venugopal, Convener, Dr. M.Buchaiah, anti-ragging committee, members of the committee has involved and delivered speech on Anti-ragging awareness to the students. All the NCC and NSS Students took active part in Anti-ragging Programme.

7:47
https://epaper.eenadu.net/Home/Index
Main Edition | NANDYALA | Zone |

తలయజశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న సీ

ర్యాగింగ్ చేయడం తీవ్రమైన నేరం



మాట్లాడుతున్న సీఐ శివశంకర్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ర్యాగింగ్ చేయడం తీవ్రమైన నేరమని నంద్యాల మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ శివశంకర్ పేర్కొన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా. ఎం. వేణుగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ర్యాగింగ్ చట్టం గురించి తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి నడవడిక కలిగి సోదర భావంతో మెలగాలన్నారు. తర్వాత ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డా. బాలరాజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక విభాగం కన్వీనర్ డా. ఎం. బుచ్చయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

వృద్ధులకు అల్పాహారం పంపిణీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జమియతే ఉలమా సంస్థ ఆధ్వ

నష్టపరిహారం చెల్లించాలని డిమాండు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని రైల్వేస్టేషన్ పరిధిలోని బొగ్గులైన్ వద్ద మంగళవారం రాత్రి ఓ లారీ దారి పక్కనే ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లింది. [illegible]లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం [illegible]ంచలేదు. లారీడ్రైవర్, క్లీనర్‌కు గాయా

O.P.I Women's Nail (No colour,4 Ml)
₹1,095 O.P.I WomenNail Corrector Pen Nail Corrector Pen, No colour(4 Ml)
NNNOW.com

ఆంధ్రప్రభ
నంద్యాల



నంద్యాల, గోస్పాడు

ఉచిత మెగా వైద్య శిబిరం

నంద్యాల ఎడ్యుకేషన్, జులై 24, (ప్రభన్యూస్) : కాంతిరామ్ జనరల్ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాల సహకారంతో 34వ వార్డులో కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 400ల మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో కాంతిరామ్ జనరల్ ఆసుపత్రి వైద్య బృందం డా. షఫీరూన్, డా. గణేష్‌బాబు, డా. అభిరామ్, డా. మనోహర్, డా. సుమశ్రీ, కాంతిరామ్ సేవా సమితి సిబ్బంది కిషోర్‌బాబు, వివిధ రమణలు పాల్గొన్నారు. కాంతిరామ్ జనరల్ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



మందులు అందజేస్తున్న కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్

ర్యాగింగ్ చేయడం తీవ్రమైన నేరం



మొక్కలు నాటుతున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శివశంకర్

నంద్యాల ఎడ్యుకేషన్, జులై 24, (ప్రభన్యూస్): ర్యాగింగ్ చేయడం తీవ్రమైన నేరం కింద పరిగణింపబడుతుందని ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని 3వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి నడవడిక కలిగి సోదర భావంతో మెలగాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక విభాగం జీన్సినర్ డా. బుచ్చయ్య మాట్లాడుతూ ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థుల వారి భవిష్యత్తు అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. అనంతరం సీఐ శివశంకర్‌లు, ఎస్సైని అధికారి, లెఫ్టినెంట్ డా. ఎం. బాలరాజు, కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నంద్యాల ఎడ్యుకేషన్, జులై 24, (ప్రభన్యూస్): ఈ నెల 30, 31వ తేదీలలో కోవెలకుంట్లలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం మహాసభల కరపత్రాలను విడుదల చేసినట్లు జిల్లా ఉపాధ్యక్షులు నద్దాం హుస్సేన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మండల వ్యవసాయ కార్మికులందరూ పాల్గొనాలన్నారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం రోజుకు రూ. 300లు ఇవ్వాలని ప్రతి మనిషికి 100 రోజుల పని దినాలు ఇవ్వాలని, పని చేసే కూలీలకు ప్రమాద భీమా కింద రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలన్నారు. ఇళ్ళు కట్టుకోవడానికి ప్రభుత్వం 3 సెంట్ల స్థలం ఇవ్వాలని, ప్రతి పేద కుటుంబానికి 3 ఎకరాల భూమి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, సక్రైన రహదారులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. మండల కార్యదర్శి చెరుకు కృష్ణ బండి రత్నమయ్య, శ్రీనివాస్, అంథోని, రామయ్య, యూసూఫ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి



ఈఓఆర్డీకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నంద్యాల ఎడ్యుకేషన్, జులై 24, (ప్రభన్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి ధర్నా చేసినట్లు డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి హుస్సేన్‌వాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాణ్యంలో ఉన్న జూనియర్ కళాశాల 200ల మంది విద్యార్థులతో కలిసి బుధవారం ఎండిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఈఓఆర్డీ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశామన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అమలు చేసిందని, కానీ నేటి ప్రభుత్వం పథకాన్ని రద్దు చేసిందన్నారు. కళాశాల తెరిచి ఇన్ని రోజులవుతున్నా ఇంత వరకు ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్‌లు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కళాశాలలో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే సమస్య పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అబ్దుల్ కరీం మృతికి సంతాపం

నంద్యాల ఎడ్యుకేషన్, జులై 24, (ప్రభన్యూస్) : నంద్యాల డివిజన్ తబ్లిక్ జమాత్ అమీర్‌కు మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న జనాబ్ అబ్దుల్ కరీం మృతి పట్ల జమాతే ఇస్లామి నంద్యాల శాఖ వారు సంతాపం ప్రకటించారు. బుధవారం జమాతే ఇస్లామి సాంఘిక సేవా విభాగం కార్యదర్శి అబ్దుల్ సమద్ మాట్లాడుతూ కరీం హయాంలో నంద్యాలలో పలు జిల్లా, రాష్ట్ర స్థాయి ఇజ్తేమాలకు ఆతిథ్యం ఇచ్చారన్నారు. నంద్యాల కూరగాయల మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా, జామియా మసీదు కమిటీ అధ్యక్షులుగా అబ్దుల్ కరీం ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా కరీం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రైవేట్ అసుపత్రులలో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలి



ధర్నా నిర్వహిస్తున్న విద్యాక్షి యువజన సంఘాల నాయకులు

నంద్యాల ఎడ్యుకేషన్, జులై 24, (ప్రభన్యూస్) : డివిజన్ పరిధిలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ పథకంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని బుధవారం ధర్నా నిర్వహించినట్లు విద్యార్థి యువజన సంఘాలు ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్, ఆర్‌వీఎఫ్, పీడిఎస్‌యు, ఎస్ఎస్ఎఫ్, జడిఎస్, పీవైఎల్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయాలని, ఓపీల పేరుతో అధిక వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను అరికట్టాలని ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వైద్య శాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులు నాగరాముడు, ధనుంజయ యుడు, రాజానాయుడు, రఫీ, చిన్న, రవీంద్రనాయక్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నంద్యాల ఎడ్యుకేషన్, జులై 24, (ప్రభన్యూస్): రాష్ట్రంలోని ఉపాధి హామీ పథకంలో పని చేసే సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీటీలో రాజకీయ జోక్యం ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ కార్యకర్తలను ఎంపిక చేసుకోవడం సమంజసం కాదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని తొలగించడం ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది దిని తొలగించడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది అవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే మేటీలకు గుర్తింపు కార్డులు, వారికి ఇస్తున్న కమీషన్ రూ. 3 నుంచి రూ. 10 లకు పెంచాలన్నారు. అలాగే సెల్‌ఫోన్, సైకిల్, నెలకు రూ. 5 వేలు వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో రాజకీయ జోక్యం ఎక్కువగా ఉందని, ఇప్పటికైనా అధికారులు సిబ్బందికి న్యాయం చేయాలని కోరారు. న్యాయం జరిగేంత వరకు పోరాటాలు దశల వారిగా చేపడతామన్నారు. సహాయ కార్యదర్శి శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ నంద్యాల డివిజన్ కార్యదర్శి సుబ్బారా యుడు, అధ్యక్షురాలు మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ రాజ్‌లో ఇష్టారాజ్యంగా బదిలీలు



మాట్లాడుతున్న బిటిఎఫ్ నాయకులు

నంద్యాల కల్చరల్, జులై 24 (ప్రభన్యూస్) : పంచాయితీ రాజ్ శాఖలో జరిగిన బదిలీలు ఇష్టారాజ్యంగా నిబంధనలను పట్టించుకోకుండా బదిలీలు నిర్వహించారని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్ అన్నారు. 90 శాతం వరకూ అంగ వైకల్యం ఉన్న జూనియర్ అసిస్టెంట్ రామ్ కిశోర్ పై కక్ష సాధింపుగా పోస్టింగ్ ఇచ్చినట్లే ఇచ్చి రాత్రికి రాత్రి రద్దు చేసి అక్రమంగా వెంకట సుబ్బయ్యకు నంద్యాలలో పోస్టింగ్‌ను ఇచ్చారని ఈ అన్యాయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామా జిల్లా పరిషత్ సీఈఓ పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రామకిశోర్‌కు మద్దతుగా ఆయనకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిటిఎఫ్ నేతలు జయపాల్, చెన్నయ్య, శేఖర్, బాధితుడు రామకిశోర్ తదితరులు పాల్గొన్నారు.


నంద్యాల
KVSC GOVT COLLEGE
Nandyal. Kurnool (Dt).
NATIONAL CADET CORPS
(ARMY WING)
UNITY & DISCIPLINE
N.C.C UNIT
NANDYAL
PSC & KVSC GOVT. COLLEGE
NANDYAL

